హిందూదేశములో వైస్రాయి పదవి స్వీకరించిన విల్లింగ్టను ప్రభువుగారు లండనులో ఒక స్నేహితుని చూట్టానికని స్టేషనులో ప్లాటుఫారంమీదకి వెళ్ళబోతూంటే, టిక్కట్టుకలెక్టరు పెన్నీ యిచ్చి ప్లాటుఫారం టిక్కట్టుకొంటేగాని వెళ్ళనివ్వనని చెయ్యి అడ్డుబెట్టాడట.

రిటైరైన తర్వాత కొంతమంది మేజిస్ట్రేట్లు వగైరాలు కూర్లు కావళ్ళవాళ్ళమీద అధికారం చలాయించబోతారు. వారు దీనిని గమనించెదరుగాక.

* * * *

ఆగష్టు 28 వ తేదీన ఆంధ్రియూనివర్శిటీ కాన్వొకేషనును గూర్చి పత్రికల్లో చదివాం.

ఏప్రిలు పరీక్షకు ఒకపార్టులో Detain చేస్తే" ఏప్రిలులో కాన్వొకేషను, శెప్టెంబరులో కాన్వొకేషనూ లేదుకదా, యిద్దరూ ఒక్కమాటే కాన్వొకేషనుకు వెడతారు అని ఒకరు విద్యార్థుల్ని ఓదార్చేవారు.

ఐతే యీసంవత్సరం దాశవాలమాటయేమిటి ?

* * * *

శింగపూరులో ఒకచట్టం యేర్పరుపబడింది. అదేమిటంటే, యేవ్యక్తిఅయినా, విగ్గులు కాని, మీసాలుకాని తగిలించుకొని కాని, మీసాలకూ, నెత్తికి Hair dye కాని రాసుకుని బయటికివస్తే, వాడిసొక spy క్రింద జమకట్టి అరెష్టు చేస్తారట.

మీసాలకీ, జుట్టుకిరంగురాసి, పడుచుపిల్లలని పెళ్ళాడాలనే తాతల గతేంగాను ?

* * * *

ఒకయింగ్లీషువాడు యిల్లుకాపల కాయటం, భార్య సినీమాలలోకి వెళ్ళటం అని ఒక విదేశపత్రిక అంటుంది.

ఆపత్రికాధిపతి పొరబడ్డాడని చెప్పవచ్చు. ఇంగ్లీషువాడు అన్నముక్క తీసేసి దరహాంమీద మగవాడు అంటే బహు సమంజసంగా వుంటుంది.

వెంకటశాస్త్రిగారి సన్మానాన్నిగూర్చి ముచ్చటిస్తూ ఒకపత్రిక "వెంకటశాస్త్రిలగారి పేరు విన నివారుండరు" అంది,

* * * *

నిజమే. కృష్ణాపత్రిక చదవనివారుండరు కాదూ ?

## నంగనాచి.

శ్రీ రామారావు.

మాధవం పరిచయం యీమధ్యనే కలిగింది. మాధవం ప్రకృతి అదో విచిత్రమైందిగా కనిపిస్తుంది. యీకాలపు ప్రజలకి కూడా నీతోనే వుంది, అంటే మరేంలేదిక. ఏదైనా వొకదృశ్యం అతని కన్నులకి కనిపించిందంటే, పర్యవసానం పూర్తిగా చూచేవరకూ వొదిలే రకంకాదు. పుట్టుక పల్లెటూరైనా పట్నవాసపు పద్ధతులకు అంకితం అయిపోయేడు. మాయింటికి దగ్గరగా కాపులయింటి వసారాలో గదికుదిర్చాం. పేరుకి మాత్రమే అతనికి యిల్లు తరుచు మాయింట్లోనే వుంటూ వుండేవాడు. మాయింట్లో స్త్రీలంటే అతనికి ప్రత్యేకగౌరవం వుండేది. అక్కా. అమ్మ అంటూ మసులుతూవుండేవాడు.

ఒకనాడుదయం నేను సిగరెట్ కాల్చుకుంటూ యీవలికి వొచ్చేసరికి సావిట్లో మాధవం గురించి అంతా విచిత్రంగా చెప్పుకుంటున్నారు. అర్ధరాత్రి యెవ్వరికీ చెప్పకుండా, సామానంతా తీసుకుని పారిపోయేడనీ. రాత్రి రివిన్యూ యినస్పెక్టర్ యింట్లో దూరాడనీ, ఆయన పట్టుకోపోతే దొరక్కుండా పారిపోయేడనీ అంతా అనుకుంటున్నారు. నేను ఆమాటలు అంత కాతర చేయలేదు. దానికేదో తగినకారణం వుండాలనే సంగతి నాకు తెలుసును. నేను మామూలుగా స్కూలికి వెళ్ళాను. మాధవం కనిపించాడు. మామూలుగా ఆ మొఖంలో సంతోష చిహ్నాలు కనిపిస్తునే వున్నాయి. నేను విన్న సంగతులన్నీ చెప్పాను. నిజమేనని బుర్రవూపాడు. అయిన నేను నమ్మలేదు. "భాయి! నాదగ్గరెందుకురా దాస్తావు? సంగతేమిటో చెప్పు నీకేమీ ఫరవలేదు." అని, చేయిపట్టుకుని ఇవతలవున్నా పుసిరీచెట్టు క్రిందకి తీసుకువెళ్ళాను. యిద్దరం కూచున్నాం చెరో సిగరెట్టు అంటించాం అతను చెప్పినదాన్ని బట్టి మీకు చెబుతున్నాను. మీరు మాత్రం యెక్కడ వెల్లడి చేయకండి కొంచం రహస్యం లాంటిది.

"ఎండ తీక్షణంగా వుంది. మామూలుగా మాధవం స్కూలునుండి వొచ్చేస్తున్నాడు. ఆత్మారాముడు కాస్త గొలచేస్తున్నాడేమో అడుగులుజోరుగా పడుతూన్నాయి. దారిలోనా రసాలకొట్టులోంచి బత్తాయి తొక్కలుపారేస్తుంది జానకమ్మ. చూచాడు దృశ్యాన్నికన్నుల పండువుగాను, ఎత్తుగా ఉబికి, ఆకర్షణీయంగా వున్న ఆమె వక్షఃభాగం, వుబికిన చెంపలు, అతనికన్నులిన్నితాకాయి.ఆవాలుజడా,వయ్యారమొలికే నడక అతని దృష్టిని మరల్చి, వేడిరక్తాన్ని కాస్త వుద్రేకం కలిగించింది. అతనికి కాస్త వుషారు కలిగింది. ఆమెవేపు చూస్తూయిషారాచేశాడు. ఆమె గిరుక్కన తిరిగి లోపలికిపోయి మళ్ళీ వెనుదిరిగి తొంగిచూచింది. అతని అభిప్రాయం బలపడింది. నవ్వాడు.

ఎంత సద్బుద్ధిలోవున్నవాడ్ని అయిన స్త్రీమూర్తి యిట్టే మార్చేస్తుంది. ఇనుపకచ్చడాల్ తగిలించుకొన్న మహామునులు సైతం స్త్రీలదృష్టిలోంచి తప్పించుకో లేకపోయేరు. మాధవం సాయంత్రం షికార్నుండి వొస్తున్నాడు. జానకమ్మ కొళాయిలో నీళ్ళుపడుతుంది ఒక్కత్తెను. సరే తగిన సమయం దొరికిందని కాళ్ళు కడుక్కొనడానికనే నెపంతో దగ్గరకిచేరాడు. ఆమె ముసిముసి నవ్వులు నవ్వుతూ, వారగా జరిగింది. కాళ్ళుకడుక్కుంటూ, ఆమెవేపు, ఆఅందంవేపు తనివితీరచూస్తున్నాడు. వొచ్చేస్తు, క్షమించాలి. మీకు చాలా ఆలస్యం అయినట్టుంది అన్నాడు. ఆమె నవ్వింది, వెన్నెలవాలికింది. రోజూ యేదో విధంగా ఆమెని చూడందే అతనికదోవిధంగా మత్తెక్కినట్లు వుండేది. ఆమె కాస్త కులాసాగావున్న నాడైతే నవ్వడమో, పైటకాస్త సర్దడమో చేస్తూవుండేది. కాస్త రుసరుసలాడుతూన్న నాడైతే నాపిరుదల వెంపు చూడు అన్నట్టు వెనుదిరిగి వెళ్ళిపోయేది. ఆమె చూపులో ఆశగాని, ఆకలిగాని వున్నట్టు కనుపించేదికాదు. ఆమెకా ప్రపంచంతోనే సంబంధం లేదేమో? అనిఆశ్చర్యపడేవాడు మాధవం వయస్సులో వున్నవాణ్ణి మోహబీజం మెంతపనైనా చేయిస్తుంది. యిది నాఅనుభవ విషయం సాధారణంగా పర్యవసానం చూచేవరకు అదీక్ష అంత మొందదు.

460

ఉదయం స్కూలుకిపోతుంటే జానికమ్మ కనుపించింది. మాధవం గుమ్మానికి దగ్గరగా నడుస్తూ గులాబీపూవు నారసాల్లోంచి దగ్గిరకు విసరాడు. ఆమె దిగ్గున చూచింది. నవ్వుతూ తీసుకుని తల్లో పెట్టుకుంది. అచ్ఛా! స్త్రీకి పూవులంటే అంత ప్రేమవేమో? మొగాడికి, ఆడది. మాధవం జయభేరీ మోగిస్తూ వెళ్ళిపోయేడు.

రాత్రి సినీమానుండి వస్తూన్నాడు, మాధవం ఆనారసాలవైపు చూసేసరికి అపరాని ప్రోత్సాహం కలిగింది. గబగబ వెళ్లి తలుపుదగ్గరగా నిలబడిచూచేడు. జానికమ్మ గుమ్మంకడ్డంగా గాలికి కామోసు, యినుపమంచంమీద పండుకుంది కొంచెందూరంలో క్రిందనే యెవరో పండుకున్నారు. మెల్లిగా తలుపుతోశేడు. రెండురెక్కలు విడ్డాయి. గూట్లో కునుకుతూవున్న దీపం పూర్తిచేసేడు. యింతవరకూ సవ్యంగానేవుంది. ఆమెను లేపడమా......లేదా....అనే సందిగ్ధావసలో పడ్డాడు. జానికమ్మ అమాయికంగా తన కీప్రపంచంతోనే సంబంధం లేనట్టు వెల్లకితలా నిదురపోతోంది. మెల్లగా ఆమె చెంపమీద చేయివేశేడు. వెచ్చగా తగిలింది. ఆమెకదల్లేదు, మెదల్లేదు. అతనికి చొరవహెచ్చింది. మెల్లిగా మంచముమీద కూర్చున్నాడు. అతని అంతరాత్మయు ఈలశ్యానికి ఆందోళనపడుతూవుంది. గట్టిగా నరాలనొప్పులు నడలేటట్టు కావలించుకున్నాడు. ఆమె మాట్లాడలేదు. నిద్రమత్తుచే ఆమెకీగాడవంతగా తెలియడం లేదు. స్ప్రింగుమంచం వల్ల కుదుపు ఆమెనిద్రకి యేమీ భంగంకాలేదు. మనవాడు జయభేరీ మోగించాడు. యింతవరకూ ఆ దృశ్యాన్ని పట్టిపట్టి చూస్తున్న చంద్రుడు చటుక్కున మేఘాలమాటున దాక్కున్నాడు. మాధవం తొందరలో చేయి ఆమె మెడలోకి పోయింది. ఆమెతళుక్కున తృళ్ళిపడింది. కళ్ళకి యెదురుగా పర్వతంలాంటి మనిషి. కనిపించేసరికి గుండెలు జేజారెత్తి పోయేయి కామోసు "అమ్మో!" అని అరచింది.

తరువాత "దొంగ! "దొంగ!" అని కేకవేసింది, మాధవం మంచముదిగి దారిపట్టాడు సైకుకాల్వలో పడ్డాడు. ఇనస్పెక్టరు చూచీనర్దుకుంటూ బేటరీ లైటువేశాడు. మాధవం పరిగెట్టడం అతను చూచేడు కాని ఫలానా అని మాత్రం అంతగా చీకట్లో గుర్తించలేకపోయేడు. జానికమ్మకి మాత్రం మాధవం అని తెలుసు.

మర్నాడుదయాన్నే మాధవం మాయింటికి వస్తున్నాట్ట: మామూలుగా జానికమ్మ కనిపించింది గబగబ లోపలికి పారిపోయి తండ్రితోసహా యీవలికివచ్చింది. మాధవాన్ని వేలుతో చూపిస్తూంది. ఆదృశ్యం చూచాడు అంతే? పరుగో పరుగో ఎవ్వరికి చెప్పకుండా మహారాణీపేటకి మఖాంమార్చేశాడు. అచ్ఛా స్త్రీలలో యెల్లాంటి వాళ్ళున్నారు.

## భ్రాంతియా?—పిశాచమా?

జె. యస్. వి. శేషగిరిరావు.

ఆ మావూళ్లో ఒకబ్రాహ్మణు డున్నాడు. ఆయనపేరు కృష్ణశాస్త్రి సకల శాస్త్రపారంగతుడు కూడాను. ఆయనకు దాదాపుగా 60 సంవత్సరాలుంటాయి. ఆయన భార్యపేరు కమల ప్రియ. 20 ఏండ్లపడుచు, ఉంగరముల జుట్టు తీర్చి దిద్దిన కనుబొమ్మలు, ఆకర్ణాయతనేత్రము